నేడు మున్సిపాలిటీలో పన్నుల స్వీకరణ

మంచిర్యాలటౌన్, మార్చి 30: ఆర్థిక సంవత్సరం ముగింపు రోజైన మార్చి 31న ఆదివారం వచ్చినప్పటికీ మున్సిపల్ కార్యాలయం తెరిచే ఉంటుందని, ప్రజలు ఆస్తిపన్నులు, నల్లాబిల్లులు, ఇతర బిల్లులు చెల్లించే అవకాశం ఉందని మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ తెలిపారు. బిల్ కలెక్టర్లు, కౌంటర్లలో సిబ్బంది యధావిధిగా బిల్లులు స్వీకరిస్తారని, ఆస్తిపన్ను, నల్లా బిల్లులు చెల్లించాల్సిన వారు ఆర్థిక సంవత్సరం చివరి రోజున చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆస్తిపన్ను వడ్డీపై 90 శాతం మాఫీ ప్రకటించిందని, ఈ అవకాశాన్ని పన్ను బకాయిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జేబీఎస్‌డీ నస్పూర్ అధ్యక్షుడి నియామకం

సీసీసీ నస్పూర్, మార్చి 30: జై భీమ్ సైనిక్ దళ్ (జేబీఎస్‌డీ) నస్పూర్ పట్టణ అధ్యక్షుడిగా కాటం రాజు నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల నరేశ్ పేర్కొన్నారు. జేబీఎస్‌డీ వ్యవస్థాపక అధ్యక్షుడు దయాకర్, రాష్ట్ర కన్వీనర్ ఆసాది పురుషోత్తం నాయకత్వంలో తామంతా పనిచేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా నాయకులకు కాటం రాజు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సమావేశంలో మంచిర్యాల నియోజకవర్గం అధ్యక్షుడు గరిసె రామస్వామి, నాయకులు నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Experienced Supervisors Needed.
1 year of Waterproofing Experience Required. Contact: Jaya Bharathi Constructions at 8790508663.
NT-10287-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
వర్గీకృత: 91827 77671, 91827 77677

రైతు నిరసన దీక్షకు తరలిన నాయకులు

- జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి తరలిన నాయకులు, కార్యకర్తలు


చెన్నూర్ : పెద్దపల్లికి తరలిన బీఆర్ఎస్ నాయకులు


మందమర్రి : నిరసన దీక్షకు మద్దతు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్‌లు

చెన్నూర్, మార్చి 30: పెద్దపల్లిలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ చేపట్టిన దీక్షకు మద్దతుగా చెన్నూర్ నుంచి పలువురు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు శనివారం తరలివెళ్లారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పంటలకు నీళ్లు ఇచ్చి ఆదుకోవాలని, ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతుల పక్షాన పెద్దపల్లిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ నేడు, రేపు రెండు రోజుల పాటు 36 గంటల నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మద్దతుగా పలువురు బీఆర్ఎస్ నాయకులు చెన్నూర్ నుంచి పెద్దపల్లికి తరలివెళ్లారు. తరలిన వారిలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, జగన్నాథుల శ్రీనివాస్, తుమ్మ రమేశ్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, మేడ సురేశ్‌రెడ్డి, వేముల మహేందర్, నాయిని సతీశ్, నెన్నల భీమయ్యలు ఉన్నారు.

మందమర్రి నుంచి..

మందమర్రి, మార్చి 30: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు పిలుపు మేరకు శనివారం పెద్దపల్లిలో బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేపట్టిన నిరసన దీక్షకు మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీలకు చెందిన బీఆర్ఎస్ నాయకులతో పాటు పలువురు కౌన్సిలర్‌లు తరలివెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పంటలకు నీళ్లు అందించి రైతులను ఆదుకోవాలని, ఎండిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ 36 గంటల నిరసన దీక్ష చేపట్టగా బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్ బాల్క సుమన్ మద్దతు తెలిపారు. దీక్షకు తరలిన వా రిలో మందమర్రికి చెందిన బీఆర్ఎస్, టీబీజీకేఎస్ సీనియర్ నాయకులు మేడిపల్లి సంపత్, ఎండీ అబ్బాస్, మద్దెల శంకర్, బడికెల సంపత్, మద్ది శంకర్, బర్ల సదానందం, క్యాతనపల్లి మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు బోయినపల్లి అనిల్, రేవెల్లి ఓదెలు, అలుగుల శ్రీలత, నాయకులు గాండ్ల సమ్మయ్య, జా డి శ్రీనివాస్, అలుగుల సత్తయ్య తదితరులున్నారు.

అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

- డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్
- ఈజీఎస్ కూలీలకు అవగాహన

కాసిపేట : ఈజీఎస్ కార్మికులకు అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ప్రవీణ్ నాయక్

కాసిపేట, మార్చి 30 : అడవుల్లో మంటలు చెలరేగితే ఆర్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ పేర్కొన్నారు. శనివారం ముత్యంపల్లి ఫారెస్ట్ సెక్షన్ పరిధిలోని కొండాపూర్, మల్కేపల్లిలో ఉపాధి హామీ పథకంలో భాగంగా అటవీ ప్రాంతంలో కందకాలు తవ్వేందుకు వచ్చిన ఉపాధి హామీ కూలీలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అడవుల్లో బీడీలు కాల్చవద్దని, ఇప్ప పువ్వు సేకరణ చేసే వారు అగ్గి పెట్టరాదని సూచించారు. అగ్నిప్రమాదాలు జరిగితే వన్యప్రాణులు, చెట్లు, మొక్కలు దగ్ధమై నష్టం జరుగుతుందన్నారు. మంటలు చెలరేగితే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నిబంధనలు పాటించకుంటే అటవీ ప్రాంతంలో ఉపాధి పని నిలిపివేస్తామని హెచ్చరించారు.

బ్యాంక్ లావాదేవీలపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న క్లబ్ సభ్యులు

మందమర్రి రూరల్, మార్చి 30 : మందమర్రి పట్టణం లోని ఆదర్శ మోడల్ పాఠశాలలో శనివారం పీఎం ఎస్‌హెచ్‌ఆర్ఐ పథకంలో భాగంగా విద్యార్థులకు గర్ల్ చైల్డ్ ఇంప్రూవ్‌మెంట్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఫైనాన్స్ లిటరసిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కల్యాణిఖని ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ అబ్దుల్ మాలిక్ బ్యాంకు లావాదేవీలు, ఖాతా నిర్వహణపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జీసీఈసీ ఇన్‌చార్జి సుష్మమాధురి, ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

- వీడియోకాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

నస్పూర్, మార్చి 30 : లోక్‌సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శనివారం హైద్రాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమిషనర్ సర్వరాజ్ అహ్మద్‌తో కలిసి కలెక్టర్లు, అదనపు కలెక్టర్‌లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 18న గెజిట్ నోటిఫికేషన్ విడుదల అవుతుందని, 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 26న నామినేషన్ల పరిశీలన, 29న ఉపసంహరణ, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటుందన్నారు. జూన్ 6 వరకు ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని అప్పటి వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, డబ్బు, మద్యం అక్రమంగా రవాణా కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎన్నికల అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలన్నారు. సమర్థవంతమైన ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమావేశంలో ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

చిన్నారుల భవిష్యత్‌కు అండగా ఉంటాం

- వివరాలను సేకరించిన ప్రభుత్వ అధికారులు
- ఉచిత విద్య, వసతులు కల్పించేందుకు హామీ

చిన్నారుల వివరాలను తెలుసుకుంటున్న అధికారులు

మందమర్రి, మార్చి 30: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు రెండవ జోన్ కాలనీలో తల్లిదండ్రులు మరణించడంతో అనాథలుగా మిగిలిన చిన్నారులకు ప్రభుత్వ అధికారులు అండగా నిలిచారు. వారి భవిష్యత్‌కు సకల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. విషయం తెలుసుకున్న డీసీపీవో ఆనంద్, జిల్లా విద్యా శాఖ సెక్టోరల్ అధికారి ఏఎస్ఎన్.మూర్తి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదేశాల మేరకు మేము సైతం స్వచ్ఛంద సంస్థ సభ్యులతో కలిసి శనివారం బాధిత కుటుంబ సభ్యులను కలిశారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు హార్థిక్, కార్తిక్ యోగాక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల అమ్మమ్మ కనకమ్మతో వారు మాట్లాడుతూ మీ కోరిక మేరకు చిన్నారుల భవిష్యత్‌కు అవనరమైన చర్యలు చేపడతామని వారికి ఉచిత విద్య, వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. చిన్నారుల ఉన్నత చదువులు పూర్తయ్యేంత వరకు బాధ్యత తీసుకుంటామన్నారు. ఎవరికైనా దత్తత ఇవ్వాలనుకుంటే కలెక్టర్ సమక్షంలో ప్రభుత్వం తరపున మంచి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని తెలిపారు. తమ కూతురు భూమక్క దశదిన కర్మ కార్యక్రమాలు పూర్తయిన తర్వాత చెబుతామనడంతో అధికారులు తిరిగి వెళ్లి పోయారు. వారి వెంట మేము సైతం అధ్యక్షుడు బుబత్తుల శ్రీనివాస్, సభ్యులు ఎర్ర రాజు, కాంగ్రెస్ నాయకుడు పైడిమల్ల నర్సింగ్ ఉన్నారు.

బార్ అసోసియేషన్ ప్రమాణస్వీకారం

ప్రమాణస్వీకార కార్యక్రమంలో జడ్జి అసదుల్లా షరీఫ్

లక్షెట్టిపేట, మార్చి 30: లక్షెట్టిపేట న్యాయస్థానం ఆవరణలో ఇటీవల నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ సభ్యులు శనివారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ హాజరై నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్‌కుమార్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అధ్యక్షుడితో పాటు కార్యవర్గంతో ఎన్నికల అధికారి గోవింద్‌రావు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నేరేళ్ల రాజేశ్వర్, జాయింట్ సెక్రటరీ వొజ్జల నళినికాంత్, ఉపాధ్యక్షుడు గాండ్ల సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వర్‌రావు, భూంరెడ్డి, అక్కల శ్రీధర్, అష్టజ్ బియ్యాబాని, సుమన్ చక్రవర్తి, కూడెల్లి అశోక్, రెడ్డిమల్ల ప్రకాశంతో పాటు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్యంతో ముందుకు సాగాలి : ఎస్ఐ లక్ష్మీ ప్రసన్న

మాట్లాడుతున్న ఎస్ లక్ష్మీప్రసన్న

శ్రీరాంపూర్, మార్చి 30 : విద్యార్థులు, యువత మంచి లక్ష్యంతో ముందుకు సాగాలని శ్రీరాంపూర్ ఎస్ఐ లక్ష్మీప్రసన్న కోరారు. శనివారం శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో విద్యార్థులు, క్రీడాకారులకు ఉన్నత లక్ష్యం, చదువులపై నిర్వహించిన సదస్సులో ఎస్ఐ పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా మ్యాథమెటిక్స్‌లో రాణించిన వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. సెల్‌ఫోన్‌కు బానిసకావద్దని, సైబర్ మోసాలపై జాగ్రతగా ఉండాలని కోరారు. వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, పోలీసులు సంపత్, సత్తయ్య, హన్మాండ్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

కన్నెపల్లి, మార్చి 30 : భీమిని మండలంలోని చిన్నగుడిపేట గ్రామంలో మైనర్‌లకు వివాహం జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు వివాహాన్ని అడ్డుకున్నారు. తల్లిదండ్రులకు, వధూవరులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శిశు సంక్షేమ శాఖ మండల సూపర్‌వైజర్ రమ మాట్లాడుతూ వీరిద్దరికీ వివాహం చేసుకునే వయస్సు లేకపోవడంతో గ్రామంలోని కొంత మంది వ్యక్తులకు సమాచారం అందించడంతో వివాహాన్ని అడ్డుకున్నామన్నారు. చిన్నవయస్సులో వివాహం చేయడం కలిగే ఇబ్బందులను వివరించారు. దీంతో ఇరు కుటుంబాల వారు వివాహాన్ని వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశం, కానిస్టేబుల్ గట్టయ్య, సూపర్ వైజర్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ట్రైకార్ చైర్మన్ కోట్నాక తిరుపతికి సన్మానం

కాసిపేట, మార్చి 30 : తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కో ఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్(ట్రైకార్) చైర్మన్ కోట్నాక తిరుపతిని కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల కృష్ణ సన్మానించారు. నూతనంగా ట్రైకార్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మారుమూల ఆదివాసీ గ్రామాల్లోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా రుణాలను ఇప్పించాలని చైర్మన్ వేముల కృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు చెండే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ వైద్యుల దినోత్సవం

వైద్యులను సన్మానిస్తున్న ఐఆర్‌సీఎస్ సభ్యులు

మంచిర్యాల ఏసీసీ, మార్చి 30: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వైద్యుల దినోత్సవ వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో రక్త నిధి కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రక్త నిధి కేంద్ర మెడికల్ ఆఫీసర్లుగా సేవలందిస్తున్న పాథలజిస్ట్‌లు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ వంశీ, డాక్టర్ ప్రశాంత్‌ను శాలువాతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ కే భాస్కర్ రెడ్డి , స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ వీ మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ బొప్పు సతీశ్, కార్యదర్శి చందూరి మహేందర్, కోశాధికారి కే సత్యపాల్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కే సంతోష్ కుమార్, పవన్ తివారీ, ఎడ్ల కిషన్, చంద్రమోహన్ గౌడ్, రక్త నిధి సిబ్బంది కే మాధవి సూపర్‌వైజర్లు రాజేశ్, మౌనిక, సౌందర్య, మల్లీశ్వరి, శైల జ, లక్ష్మి, మణికంఠ, తిరుపతి, వేణు పాల్గొన్నారు.

బొలెరో-బైక్ ఢీ

- ఇద్దరి మృతి

దేవి రక్షిత్‌కుమార్ (ఫైల్)

ప్రమాద స్థలంలో సుదర్శన్ మృత దేహం

జన్నారం, మార్చి 30 :మండల కేంద్రంలోని అటవీ శాఖ పర్యావరణ అధ్యయన కేంద్రం ఎదుట ప్రధాన రోడ్డుపై శనివారం బొలెరో వ్యాన్, బైక్ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. మండలంలోని రేండ్లగూడకు చెందిన దేవి సుదర్శన్(45), రక్షిత్‌కుమార్, దేవి రక్షిత్‌కుమార్(21) దండేపల్లి మండలంలోని లింగాపూర్ ఫంక్షన్‌హాల్‌లో వివాహ వేడుకల్లో పాల్గొని తిరిగి బైక్‌పై వస్తుండగా జన్నారం నుంచి లక్షెట్టిపేట వైపు వెళ్తున్న బొలేరో వ్యాన్‌ను ఢీకొన్నారు. సుదర్శన్ తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రగాయాలైన దేవి రక్షిత్‌కుమార్ చికిత్స నిమిత్తం లక్షెట్టిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు అదనపు ఎస్ఐ మృత్యుంజసర్కార్ తెలిపారు. సుదర్శన్‌కు భార్య, ఇద్దరు కూతుళ్లు, కుమారుడున్నారు. మృతదేహాలకు పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సర్కార్ తెలిపారు. దీంతో రేండ్లగూడ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఉపాధ్యాయులకు ప్రోత్సాహకాలు

ఉపాధ్యాయులకు ప్రోత్సాహకాలు అందజేసిన హెచ్ఎం యోగేశ్వర్

కోటపల్లి, మార్చి 30 : ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నందుకు గాను ఉపాధ్యాయులను ప్రోత్సహించేందుకు పాఠశాల హెచ్ఎం గుండేటి యేగేశ్వర్ రూపొందించిన ప్రతి నెలా అభినందన పేరుతో ఉపాధ్యాయులకు ప్రోత్సాహాలను అందజేశారు. ఉత్తమ బోధన చేస్తున్నందుకు గాను ఉపాధ్యాయులైన వాణిశ్రీ, విలాస్ జాదవ్, కాసుల సంతోష్ కుమార్‌కు సన్మానించి ఉత్తమ సేవా ప్రతిభా ప్రశంసా పత్రం, జ్ఞాపికలను అందజేశారు. ఉపాధ్యాయులకు మరింత ప్రోత్సాహం కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాఠశాల హెచ్ఎం యోగేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టీ పావని, బీ బిక్కు, బాదావథ్ నర్సింగ్, ఏ సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై అవగాహన

జన్నారం, మార్చి 30 : మండలంలోని కిష్టాపూర్ అంగన్‌వాడీ సెక్టార్‌లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు శనివారం మహిళా సాధికారత హబ్ జెండర్ స్పెషలిస్ట్ మౌనిక, ఫైనాన్షియల్ లిటరసీ లిస్సిక మాట్లాడారు. భేటీ బచావో, భేటీ పడావో పథకం, లింగ వివక్ష, బాల్యవివాహాల నిర్మూలన చట్టం సుకన్యా సమృద్ధియోజన, మిషన్ వాత్సల్యం, ఆడపిల్లల సంరక్షన ప్రాముఖ్యతపై వివరించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఘనంగా రన్ ఫర్ జీసస్

రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవులు

రామకృష్ణాపూర్,మార్చి 30: గుడ్ ఫ్రైడే, ఈస్టర్ వేడుకలను పురస్కరించుకొని రామకృష్ణాపూర్‌లో ఐక్య సంఘాల ఆధ్వర్యంలో శనివారం రాజీవ్ చౌక్ వద్ద రన్ ఫర్ జీసస్ ర్యాలీని ఎస్ఐ రాజశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో రాజీవ్ చౌక్, సూపర్ బజార్ సెంటర్, రామాలయం మీదుగా సీఎస్ఐ చర్చి వరకు సాగింది. ఈ సందర్భంగా ప్రోగ్రాం కన్వీనర్ డొలకల డేవిడ్ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసిన యేసు ప్రభు చూపించిన మార్గంలో పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని అన్ని చర్చిల పాస్టర్లతో పాటుగా మందమర్రి సీఎస్ఐ చర్చి పాస్టర్ రెవ.బంటు జెర్మీయా, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సింగరేణి

నేడు గోదావరిఖనిలో టీబీజీకేఎస్ స్టీరింగ్ కమిటీ సమావేశం

శ్రీరాంపూర్, మార్చి 30 : ఈ నెల 31న గోదావరిఖనిలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కార్యాలయంలో ఉదయం 10 గంటలకు టీబీజీకేఎస్ కేంద్ర స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో అన్ని ఏరియాల వర్కింగ్ కమిటీ సభ్యులు, కేంద్ర కమిటీ నాయకులు, స్టీరింగ్ కమిటీల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ భవిష్యత్ కార్యాచరణ, కార్మికుల సమస్యలు, హక్కుల సాధనకు పోరాట ప్రణాళిక, జనరల్ బాడీ సమావేశం ఏర్పాటుపై చర్చించి నిర్ణయం తీసుకున్నానని తెలిపారు.

సమష్టి కృషితోనే ఆర్కే న్యూటెక్ గని ఉత్పత్తి లక్ష్యం సాధ్యం

- ఆర్కే న్యూటెక్ గని 100 శాతం ఉత్పత్తి
- కార్మికులకు స్వీట్లు అందించిన జీఎం సంజీవరెడ్డి

ఆర్కే న్యూటెక్ గనిపై కార్మికులకు స్వీట్లు అందిస్తున్న జీఎం

శ్రీరాంపూర్, మార్చి 30 :శ్రీరాంపూర్ ఆర్కే న్యూటెక్ గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం సాధించడం కార్మికులు, అధికారుల సమష్టి కృషితోనే సాధ్యమైందని జీఎం సంజీవరెడ్డి పేర్కొన్నారు. శనివారం గనిపై గని ఉత్పత్తి లక్ష్య సాధనపై జీఎం హర్షం వ్యక్తం చేస్తు కార్మికులను, ఉద్యోగులు, అధికారులను అభినందించి స్వీట్లు అందించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఆర్కే న్యూటెక్ గనికి 2023-24 సంవత్సరానికి కేటాయించిన 1.60 లక్షల టన్నులను శుక్రవారంతో 100 శాతం సాధించడం అభినందనీయమన్నారు. న్యూటెక్ గని 2 సంవత్సరాలుగా 100 శాతం బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్నదన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తు గని లక్ష్యాలు సాధించాలని కోరారు. గైర్హాజరు లేకుండా విధులు నిర్వర్తించాలని కోరారు. సంపాదిస్తున్న మొత్తాలను వృథా చేసుకోకుండా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గని ఏజెంట్ రాముడు, మేనేజర్ స్వామిరాజు, ఏఐటీయూసీ ఎస్‌కే బాజీసైదా, పిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, ఈఈ రాజారవిచరణ్, సేఫ్టీ ఆఫీసర్ కొట్టె రమేశ్, ఈఈలు కృష్ణ, రాజగోపాలచారి, సర్వే ఆఫీసర్ పచ్చేశ్వర్‌రావు, అండర్ మేనేజర్ మిట్టపల్లి శ్రీనివాస్, శంకరయ్య, పరమేశ్వర్, చంద్రమౌళి పాల్గొన్నారు.

వెల్డర్ ట్రేడ్ ఖాళీలను భర్తీ చేయాలి

శ్రీరాంపూర్, మార్చి 30 : సింగరేణిలో ఖాళీగా ఉన్న వెల్డర్ ట్రేడ్ పోస్టుల భర్తీకి యాజమాన్యం వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని కోరుతూ శనివారం సంస్థ సీఎండీ ఎన్ బలరామ్‌కు వెల్డర్ ట్రేడ్ విద్యార్థుల వినతిపత్రం అందించారు. సింగరేణి వెల్డర్ ట్రేడ్ విద్యార్థులు శ్రీపెల్లి రాజు, వంశీకృష్ణ, రాకేశ్, సందీప్, కృష్ణ సీఎండీని కలిసి ఎక్స్‌టర్నల్ వెల్డర్ ట్రేడ్ ఉద్యోగాలు భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణిలో అన్ని ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారని, వెల్డర్ పోస్టుల భర్తీకి కూడా ఇవ్వాలని కోరారు. కార్మికుల పిల్లలు అనేక మంది ఐటీఐ వెల్డర్ చదివి ఉత్తీర్ణులై ఉన్నారని, ఎన్నో ఏండ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ నియామక వయసు కూడా దాటి పోతున్నవారున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని కోరారు.

దళిత గిరిజన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

శ్రీరాంపూర్, మార్చి 30 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 7గని దళిత, గిరిజన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వర్‌రావు మేనేజర్ శ్రీధర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. శనివారం గని సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం పిట